# శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరంలో వర్షాలు అధికంగా కురుస్తాయన్న పురోహితులు



జిన్నారం జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- జిన్నారం మండల వ్యాప్తంగా నూతన తెలుగు సంవత్సర పండుగ ను జరుపుకుని, స్థానిక దేవాలయాల్లో, పురోహితుల ద్వారా పంచాంగాన్ని విన్నారు. శ్రీ క్రోధి నామ, తెలుగు ఉగాది సంవత్సరంలో, కప్ప, నెమలి మీద, కాలం కొనసాగుతుందని, వర్షాలు సకాలంలో పడతాయని పంటలు సమృద్ధిగా పండుతాయని తెలియజేశారు. ప్రజలకు, క్షేమ, బాగోగులు తెలియజేస్తూ సంపాదన కంటే, ఖర్చులే అధికంగా ఉంటాయని పురోహితులు పంచాంగం ద్వారా తెలియజేశారు.పెద్దమ్మ గుడెం గ్రామంలో ను, తెలుగు సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి, చంద్రం పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు శ్రీనివాస్ యాదవ్, సంఘం అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ యాదవ్, రాములు, మల్లేష్, ప్రహ్లాద్, నరసింహ, శ్రీశైలం, శివ, దశర థ్, మహేష్ యాదవ్ లు, పెద్దమ్మ గుడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు





పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ సిద్ధి గణపతి దేవాలయం సమీపంలో బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మీద పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.తదితరులుపాల్గొనివిజయవంతంహో చేయడంహో జరిగింది

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ ఎన్నిక సన్నాహక సమావేశం




▪ మెదక్ గడ్డపై కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- రామచంద్రాపురంలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ %డ% అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, డిసిసి ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# లద్నాపూర్ ఓసిపి టు వద్ద జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్ సిఐ మంథని




పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లద్నాపూర్ ఓసిపీ 2వద్ద తేదీ 05-04-2024 రోజున రాత్రి సమయంలో జరిగిన రాగి వైరు దొంగతనం కేసులో, ఈరోజు ఉదయం నాగేపల్లి ఎక్స్ రోడ్ వద్ద రామగిరి ఎస్ఐ.సందీప్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమాదాస్పదంగా ఇద్దరు వ్యక్తులు బైకుపై ఒక సంచి తో కనబడగా వారిని ఆపి తనిఖీ చేయగా ఒక సంచిలో అందాదా 24 కిలోల కాపర్ వైరు దొరికినది. వీరిని విచారించగా వారి వివరాలు పస్తాం తిరుపతి,గ్రామం నవాబ్ పెట్ మరియు మోటం అజయ్, గ్రామం దేవులపల్లి, సుల్తానాబాద్ మండలం ప్రస్తుతం నాగేపల్లి గ్రామంలో నివసిస్తున్నారు అని తెలిపినారు. వీరి దగ్గర దొరికిన రాగి వైరు విలువ దాదాపు 85 వేల రూపాయలు. అట్టి కాపర్ వైరు వీళు ్ర లద్నాపూర్ వైసీపీ టు వద్ద దొంగతనం చేసినారని తెలపగా వెంటనే వీరిద్దరిని అదుపులో కి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కొరకు కోర్టుకు పంపనైనది.

# హోదా అంశంలో కేంద్రంతో లాలూచీ పడ్డారు... అందుకే అజెండా నుంచి తొలగించారు: కనకమేడల



నెల 17న ఉభయ రాష్ట్రాలతో హోంశాఖ ఈ ఒసమావేశ

▪ అజెండా నుంచి హోదా అంశం తొలగింపు
▪ వైసీపీ నేతలు ప్రజలను మోసం చేస్తున్నారన్న కనకమేడల

కేంద్ర హోంశాఖతో ఉభయ రాష్ట్రాల సమావేశం అజెండా నుంచి ప్రత్యేక హోదా అంశాన్ని కేంద్ర హోంశాఖ తొలగించడం పట్ల టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ స్పందించారు. హోదా అంశంలో వైసీపీ సర్కారు కేంద్రంతో లాలూచీపడిందని మండిపడ్డారు. అందుకే హోదా అంశాన్ని అజెండా నుంచి తప్పించారని ఆరోపించారు. కేంద్రం మెడలు వంచైనా సరే ఏపీకి ప్రత్యేక హోదా తీసుకువస్తామన్న వైసీపీ నేతలు, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎంపీల బలం ఉంటే హోదా సాధిస్తామని చెప్పారు... బీజేపీకి పూర్తి మెజారిటీ వచ్చిందని హోదా అంశాన్ని అటకెక్కించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ తీసుకురావాలన్న చిత్తశుద్ధి ఉంటే ఈ నెల 17న జరిగే సమావేశం అజెండాలో హోదా అంశాన్ని కూడా చేర్చించాలని కనకమేడల స్పష్టం చేశారు.

## సమాజ్‌వాదీ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ సింగ్ ను కలిసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు



▪ పార్టీలకతీతంగా ముందుకెళ్లి నీలం మధు ను గెలిపించుకుంటాం

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- సమాజ్ వాది పార్టీ జాతీయ కార్యదర్శి, ఉత్తరప్రదేశ్ సయ్యద్ రాజా అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ సింగ్ మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.పటాన్చెరు శ్రీనగర్ కాలనీలోని మనోజ్ కుమార్ ఇంటికి నీలం మధు ముదిరాజ్ బుధవారం వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ సింగ్ తమ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ముందుకెళ్లి, దగ్గరుండి ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిన్నారం మండలంలో ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి శ్రేణులు



▪ గడపగడపన ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- జిన్నారం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకిమద్దతుగాజిన్నారం,పెద్దమ్మగూడగ్రామపంచాయతీల లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జిన్నారం మండల బీజేపీ నాయకులు ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగెటి ప్రతాప్ రెడ్డి,రాజిరెడ్డి దోమడుగు రమేష్ మరియు జిన్నారం మండల ప్రధాన కార్యదర్శులు వెంకటేష్.సీతారాజుయాదవ,పద్మారావు,ఏల్లేష్ యాదవ్,బండి వెంకటేష్,పలనాటిశ్రీనుబూత్అధ్యక్షులు దేవునిగారిరాములు బుతుఅధ్యక్షులు వీరేష్,బూత్ అధ్యక్షులు లడ్డు, అశోక్,శ్రీశైలం,విష్ణువర్ధన్ చారి,విక్రమ్,శంకర్ యాదవ్, రాకేష్, మండల శాఖ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ నుండి బిజెపిలో భారీ చేరికలు



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం బిఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరికలు మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ సమక్షంలో సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మద్దూరి లక్ష్మణ్ రావు ఎంపీ శివశంకర్ ఎంపీ బాలయ్య ఎం.మాణిక్యం ఓంకార్ శ్రీశైలం శ్రీశైలం సత్యనారాయణ శ్రీకాంత్ సూరజ్ 50మంది వరకు చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కురుపల్లి నర్సింగరావు ప్రధాన కార్యదర్శి మద్దూరి రాజు బిసి మోర్చా అధ్యక్షులు అగ్రారం శెంకర్ మద్దూరి మహేష్ అగ్రారం వెంకటేష్ తదితరులుహో పాల్గొన్నారు.